
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
ఆదివారం /జులై 23 / 2023
https://vijayamdaily.com

## అందరు అప్రమత్తంగా ఉండండి

- ఏ క్షణానైన గోదావరి పెరిగే అవకాశం ఉండోచ్చు
- అధికారులకు సూచించిన మంత్రి పువ్వాడ
- వరదలపై జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష
- గోదావరి నీటిమట్టం.. ఎగువ ప్రాజెక్టుల వరద పరిస్థితులపై సమీక్ష

వివరాలు 04లో..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) గోదావరి వరద ఉధృతి పరిస్థితుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారుల ందరు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశించారు. ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వివిధ ప్రాజెక్ట్ ల నుండి విడుదల అవుతున్న నీరు భారీగా వచ్చి చేరుతున్న దరిమిలా



# బీఆర్ఎస్ గండం ‘100’ రోజులే..

## అధికారం ఎవడబ్బా సొత్తు కాదు

- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- అశ్వారావుపేట లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు
- భారీ కార్ల ర్యాలీతో నియోజకవర్గంలో పొంగులేటికి ఘనస్వాగతం

(అశ్వారావుపేట-విజయం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగు నెలలు మాత్రమే మిగులుందని..కేసీఆర్ మాయమాటలకు కాలం చెల్లిందని... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రాష్ట్రంలో ఎగురనుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా ఎన్నికై తొలిసారిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన పొంగులేటికి తొలుత భారీ కార్ల ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అనేక మంది పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అశ్వారావుపేట మండలంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈనెల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సమావేశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చిందని అన్నారు.

వివరాలు 02లో..



వివరాలు 04లో..

# నిండుకుండాగా పాలేరు జలాశయం

- 21అడుగులకు చేరిన నీటిమట్టం
- కొంచం వరదోచ్చిన అలుగు పారే అవకాశం
- జలాశయంను పరిశీలించిన అధికారులు, పోలీసులు

ఖమ్మ జిల్లాకు తలమానకమైన పాలేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది.. నాగార్జున సాగర్ నుంచి వస్తున్న నీటితో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదలకు పాలేరు జలాశయం నిండి జలకళలాడుతోంది.. ఎగువ నుంచి వరద తాకిడి పెరగడంతో పాలేరు జలాశయం అలుగు పారే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.. దీంతో తాగునీటి అవసరాల నిమిత్తం జిల్లాలోని జలాశయం, సాగర్ కాలువ ఆయకట్టులోని చెరువులన్నింటిని నింపుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏ క్షణానైనా కాలువ ద్వారా నీటిని విడుదల చేసే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్‌కు గండం 100 రోజులే



మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభను విజయవంతం కాకుండా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు పెట్టినా తమ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. బంగారు తెలంగాణ సాధిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలను కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు.



ఒకప్పుడు శ్రీనివాసరెడ్డి కొందరికి నాయకుడని కాంగ్రెస్ లో చేరాక ఇప్పుడు అందరివాడయ్యాడని, పాత, కొత్త కార్యకర్తలు అందరూ కలివిడిగా కలిసి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతున్నారన్నారు. నాయకులు అలుపు లేకుండా పోరాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తెస్తే, తెలంగాణలో రామరాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ లో ఒకటే గ్రూప్ ఉందని అది రాహుల్ గాంధీ గ్రూప్ అని ఆయన అన్నారు. మైనార్టీలకు మేలు జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని, కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీమ్ అని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బయటకు కొట్టుకున్నట్టు నటించినా లోపల ఇద్దరూ ఒకటే అని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి జరిగితే తానే ప్రత్యక్షంగా వచ్చి కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన కార్యకర్తలకు అభయం ఇచ్చారు. కొంతమంది పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తాబేదార్లుగా పనిచేస్తున్నారని, అధికారం ఎవడబ్బా సొత్తు కాదని, నాలుగు నెల్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తుపెట్టుకొని మరీ తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు జారె ఆదినారాయణ, టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, జూపల్లి రమేష్, ములకలపల్లి మాజీ జడ్పీటిసి బత్తుల అంజి, మొగళ్ళపు చెన్నకేశవరావు, సర్పంచ్ అట్టం రమ్య, ఎంపీటీసీ వేముల భారతి, ఉప సర్పంచ్ రేమళ్ల కేదార్నాథ్, అల్లాడి వెంకట రామారావు, జూపల్లి ప్రమోద్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## అందరు అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి..

గోదావరి ఉధృతి ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని అధికార యంత్రాంగం విశ్రమించరాదని వరదలను నిత్యం స్వీయ పర్యవేక్షిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, చంద్రశేఖర్ రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరదలపై ఎప్పటికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని అస్తి నష్టం జరగడానికి వీల్లేదని ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భద్రాచలం వద్ద వరద క్రమేపీ తగ్గటం, పెరగటం జరుగుతుందని, పూర్తి స్థాయిలో వరదలు అధీనంలోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం విశ్రమించరాదని సూచించారు.అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతాల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు సూచించారు. వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ చేయాలని, దోమలు వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, రసాయనాలు చల్లాలని, వ్యాధులు ప్రబల కుండా వైద్య క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, తగిన వైద్యాధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరగాలని, సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని, అందుకు గాను అవసరం అయిన ప్రతి చోట మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల నుండి తరలించిన వారిని అప్పుడే ఇళ్లకు పంపకుండా పూర్తిగా వరదలు తగ్గుముఖం పట్టే వరకు వారికి నచ్చచెప్పి పునరావాస కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. వారికి మంచి భోజనం, త్రాగునీరు, విద్యుత్ తదితర వసతుల ఏర్పాట్లు కొనసాగించాలని అన్నారు. నిత్యం పోలీస్ యంత్రాంగం ఆయా ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీస్ శాఖను ఆదేశించారు.



## వాల్లూరి నారాయణ అంతిమయాత్రలో పాల్గొన్న రాయల

(తిరుమలాయపాలెం-విజయం న్యూస్)

తిరుమలయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లూరి నారాయణ శనివారం మృతి చెందగా ఆయన అంతిమయాత్రలో టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని వారి భౌతిక దేహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు, ఎంపీటీసి పాపా నాయక్, ఎన్ యస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయుకులు వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆసరా పెన్షన్

**దివ్యాంగులు రూ.1000 పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం.**

**దివ్యాంగులకు రూ.3,016 గా ఉన్న పెన్షన్ ఇక మీదట రూ.4,016.**

**హర్షం వ్యక్తం చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

దేశానికే ఆదర్శంగా మానవీయకోణంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం మరో చారిత్రక ఘట్టానికి వేదికగా నిలిచిందని, తెలంగాణ ప్రభుత్వం అభాగ్యులైన, ఆసరా అవసరమైన దివ్యాంగులకు నేనున్నానంటూ ఆర్థిక భరోసాగా అందిస్తున్న మొత్తాన్ని మరింతగా పెంచిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంచిర్యాల సభ వేదికగా దివ్యాంగుల పింఛన్‌ను పెంచబోతున్నట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, ఈ మేరకు దివ్యాంగుల పింఛన్‌ను రూ. 1,000 పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రతి నెలా రూ. 3,016 పెన్షన్ ను అందుకుంటున్న దివ్యాంగులు, ఇక మీదట 4,016 పెన్షన్ ను అందుకుంటారాని, పెంచిన మొత్తం ఈ నెల నుండి అమలులోకి వస్తుందని ప్రభుత్వం జీవోలో పేర్కొందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు.



## పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు

**జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్**

చంద్రుగొండ జులై 22(విజయం న్యూస్ ):-

పచ్చని తెలంగాణయే హరితహారం లక్ష్యం అని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ అన్నారు. శనివారం తిప్పనపల్లి పంచాయతీలో హరితహారం కార్యక్రమంలో మొక్కలను ఆయన గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇల్లు పచ్చని చెట్లతో కళకళలాడాలనే సదుద్దేశంతో ఇంటింటికి మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీ శ్రీమన్నారాయణ, సర్పంచ్ ధరావత్ పార్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ**



చంద్రుగొండ జులై 22(విజయం న్యూస్):

ప్రస్తుతం వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ అన్నారు. శనివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కథ కొన్ని రోజులుగా నిరంతరాయంగా వానలు కురుస్తున్నాయని, నీటి నిల్వలు ఇంటి పరిసరాల్లో ఉండకుండా చూసుకోవాలన్నారు. మురుగునీటి నిల్వలు అధికంగా ఉంటే అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవకాశ ఉన్నంతవరకు దోమతెరలు ఆడాలన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి మౌనం వీడాలి

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**మణిపూర్‌లో అల్లర్లను అరికట్టలేని బిజెపి ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుదర్శన్ డిమాండ్**




**ఖమ్మం, జూలై 22(విజయం న్యూస్):** మణిపూర్ బిజెపి పాలిత రాష్ట్రంలో జరుగుతున్న అరాచకత్వంపై ప్రధానమంత్రి నోరు విప్పి మాట్లాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రం సుందరయ్య భవన్ లో సిపియం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యతన జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లడుతూ, మణిపూర్ ఘటన దేశాన్ని కలిచి వేసినా, కనీసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం, మహిళల పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని, బిజెపి పాలిత ప్రాంతమైన మణిపూర్ లో మహిళలకు రక్షణ లేదని నేడు జరిగిన సంఘటనతో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన జరిగి 75 రోజులు గడుస్తున్నా కనీసం ప్రధానమంత్రి ఘటనపై మాట్లాడకుండా ప్రతిపక్షాలు ఎంత మొరపెట్టుకున్నా మణిపూర్ అల్లర్లకు సంబంధం లేనట్టుగా దేశ ప్రధాని వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు, హత్యలు అత్యధికం అవుతున్నా, కనీసం రక్షణ కల్పించలేని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉండడం దురదృష్టకరమని, రానున్న కాలంలో మహిళల భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉండబోతోందని అర్థమవుతుందని వారు తెలిపారు. వెంటనే మణిపూర్ ను రక్షించాలని, మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మణిపూర్ లో ముగ్గురు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం అసహ్యించుకుంటోందని, యిందుకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాన కారణమని విమర్శించారు. బిజెపి భేటీ పడావో, బేటి బచావో అనే నినాదం మాటలకే పరిమితంగా ఉన్నదని అన్నారు. మణిపూర్ లో వెంటనే శాంతి నెలకొల్పాలని కోరారు. మణిపూర్ లోని గిరిజన ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గత మూడు నెలల నుండి మణిపూర్ను సందర్శించడానికి సమయం దొరకడం లేదు కానీ, విదేశీ పర్యటనలు, దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటనలు చేయడానికి సమయం దొరుకుతుందని అన్నారు. బిజెపికి ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. మణిపూర్లో జరిగిన ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. మణిపూర్ లో వందలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని, మణిపూర్ లో ఏం జరుగుతుందో, ఏం చర్య తీసుకుంటున్నారో ఇప్పటివరకు దేశ ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేని దుస్థితి నేడు దేశంలో నెలకొని ఉందని విమర్శించారు. మణిపూర్ లో మహిళలపై ఇలాంటి ఘటనలు వందలాది జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించడం సిగ్గుచేటని, అల్లర్లను నివారించలేని బిజెపి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్ అల్లర్ల ద్వారా రాజకీయంగా లబ్ది పొందడానికే అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. సుదర్శన్ మాట్లాడుతూ, మణిపూర్ ఘటనపై 25న ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మణిపూర్ ఆదివాసులకు సంఘీభావంగా కార్యక్రమాలను జిల్లాలో చేయాలని అన్ని జిల్లాలు చేయాలని పార్టీ సభ్యులు, ప్రజా సంఘాలు, వామపక్ష శ్రేయోభిలాషులు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. 54 శాతానికి పైగా ఉన్న మైథిలి కులస్తులకు కుకీ, నాగా గిరిజన తెగల మధ్య బిజెపి తన రాజకీయ లబ్ది కోసం చిచ్చు పెట్టిందని విమర్శించారు. గిరిజన చట్టాలను అతిక్రమించి మైతీలను గిరిజనులు గా మార్చడానికి ఒడిగట్టిందని తెలిపారు. ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేస్తుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతిఘటించిన కుకి, నాగ తెగలపై మతోన్మాద శక్తులు బిజెపి అండతో రెండున్నర నెలలుగా తీవ్రమైన దాడులకు తెగబడుతున్నాయని విమర్శించారు. గృహ దహనాలు చర్చీలతో పాటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. ఈ హింసాత్మక ఘటనలకు కేంద్రం, మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు బాధ్యత వహించి, దోషులను శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని సుదర్శన్ రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, వై విక్రం, సిహెచ్. కోటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# పోరాడి జైలుకైనా వెళ్లు చావే పరిష్కారం కాదు



**కుటుంబ సభ్యులకు కన్నీళ్లు మిగిల్చొద్దు**

**ఖమ్మం బాధితుడు గజ్జెల శ్రీనివాస్ ను పరామర్శించిన బండి సంజయ్**

**కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ**

**(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)**

"శ్రీనివాస్.... పార్టీ కోసం, ప్రజా సమస్యల కోసం పోరాడు.. అవసరమైతే అరెస్టై జైలుకైనా వెళ్లు... కానీ పిరికివాడిలా ఆత్మహత్య చేసుకోవద్దు. కుటుంబ సభ్యులను అనాథ చేయొద్దు. వాళ్లకు కన్నీళ్లు మిగిల్చవద్దు" అంటూ బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడాన్ని జీర్ణించుకోలేని ఖమ్మం అర్బన్ టౌన్ ప్రెసిడెంట్ గజ్జెల శ్రీనివాస్ ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఆసుపత్రి నుండి పూర్తిగా కోలుకున్న శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయానికి వచ్చి తనను కలిసిన సమయంలో బండి సంజయ్ పై విధంగా వ్యాఖ్యానించారు. తొలుత శ్రీనివాస్ ను చూడగానే ఆత్మహత్య యత్నానికి ఎందుకు యత్నించావని బండి సంజయ్ అడగడంతో "అన్నా... మిమ్ముల్ని అధ్యక్ష పదవి నుండి తప్పించినట్లు వార్తలు చూసి తట్టుకోలేకపోయా. పార్టీ కోసం మీరెంతో కష్టపడ్డారు. ఖమ్మంసహా రాష్ట్రమంతా పార్టీని ఇంటింటికీ తీసుకెళ్లారు. మీకే ఇట్లయ్యే సరికి కుమిలిపోయాను. ఆ టైంలో ఏం చేయాలో తెలియక ఆత్మహత్య చేసుకోబోయిన"అని వాపోయారు. తాను ఎన్నో మాట్లాడాలని ఇక్కడికి వచ్చానని.. మిమ్ముల్ని చూశాక నోట మాట రావడం లేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. వెంటనే శ్రీనివాస్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన బండా సంజయ్ ఇకపై అలాంటి పిరికి పనులు చేయొద్దని, వీరుడిలా పోరాడాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీలో మార్పులు చేర్పులు సహజమేనని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి పనిచేయాలే తప్ప బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో శ్రీనివాస్ భార్యా పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెద్ద కుమార్తె అమూల్య మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుతున్నానని, సాఫ్ట్ వేర్ కావడమే లక్ష్యమని.. అయితే ఉన్నత చదవే స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బండి స్పందిస్తూ..."నువ్వేమీ బాధపడకు. నీ లక్ష్య సాధనకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తా. బాగా చదువుకో"అంటూ భరోసా ఇచ్చారు.

శ్రీనివాస్ కుటుంబ సభ్యులతోపాటు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ తోపాటు శ్యాంరాథోడ్, చావా రవికిరణ్, పి.వెంకట్, మోటుకూరి శ్రీనివాసరావు, ఢీకొండ శ్యాం తదితరులు బండి సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.



# ఖమ్మంలో ఐద్వా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

**(ఖమ్మం-విజయంన్యూస్)**

మణిపూర్ ఘటన పై నిరసన ఐద్వా వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునగర్ ప్రాంతం లోని మిషన్ హాస్పిటల్ ఎదురు మణిపూర్ లో మహిళలపై జరిగిన అమానవీయ ఘటనను నిరసిస్తూ ఐద్వా వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నినాదాలు ఇస్తూ మహిళలందరూ ర్యాలీగా రోడ్‌పై కేంద్రప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసారు. ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి భాగం అజిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మెహరున్నిసాబేగం మాట్లాడుతూ మణిపూర్ లోని కుక్ జాతికి చెందిన మహిళలపై అత్యాచారం చేసి వివస్త్రాలుగా చేసి వీదుల్లో ఊరేగింపుగా తీసికెళ్ళిన ఘటన భారత దేశమంతటా దిగ్భ్రాంతి కి గురి అయినది . అని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో వన్ టౌన్ అధ్యక్షురాలు ఫరిదా, శ్రీదేవి, లీల, రమ, ఫౌజియా, నాయకురాలు హేలెన్ పరిమళ వసంత, సుభాషిణి, విప్లవ్, మార్గ్రెట్, జానికి, ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండగా 'పాలేరు జలాయశం'



**(కూసుమంచి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం నిండింది. 23 అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టం కల్గిన పాలేరు జలాశయం ప్రస్తుతం 21 అడుగులకు చేరింది. దీంతో పాలేరు జలాశయం నిండుకుండను తలపిస్తు జలకళలాడుతోంది. జలాశయం అంతా సముద్రాన్ని పోలి ఉంది.. ఆకుపచ్చని కలర్‌తో చూపరులను ఆకట్టుకునే విధంగా జలాశయం నీరు ఉండటం గమనర్హం. ఇక పాలేరు జలాశయంకు ఎగువున ఉన్న మహబూబాబాద్ జిల్లాలో గత నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురవడం, ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో వర్షాలు పడటంతో పాలేరు జలాశయంకు ఎగువ నుంచి పాలేరు వేరు ద్వారా భారీగా ఇన్ ఫ్లో వస్తుంది. సుమారు 1500 క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయంకు వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మహబూబాద్ జిల్లా మరిపేడ మండలంలో చెక్ డ్యామ్‌లు నిండి పొంగిపోర్లుతున్నాయి. అలాగే పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో చెక్ డ్యామ్‌లు, చెరువులు కూడా నిండుకుండను తలపిస్తున్నాయి. దీంతో అక్కడ కొంచం గట్టిగా వర్షం వస్తే ఆ నీరంతా పాలేరు జలాశయంకు వచ్చే అవకాశం ఉంది. దీంతో అలుగు పారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### కష్టమని అనుకున్నారు.. కానీ..?

మూడు జిల్లాలకు తాగునీటిని, రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీటిని అందించే పాలేరు జలాశయం గత పది రోజుల క్రితం ఎండుముఖం పట్టి డెడ్ స్టోరేజికి వెళ్లగా, సాగునీటితో పాటు మూడు జిల్లాలకు తాగునీరు కష్టమైంది. ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్, సూర్యపేట జిల్లాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని అందిస్తుండగా, రెండవ జోన్ కింద 2.50లక్షల ఎకరాలు, మూడవ జోన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1.20లక్షల ఎకరాలకు పాలేరు జలాశయం సాగునీటిని అందిస్తోంది. అంతేకాకుండా పాలేరు పాతకాలువ ఆయకట్టు కిందా 18వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తోంది. ఇంతటి జలసంపద కల్గిన పాలేరు జలాశయం గత పదిరోజుల క్రితం అడుగంటింది. ఇక నీళ్లు రావేమో..? ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తప్పవేమో అని అటు అధికారులు, ఇటు ప్రజలందరు భావించారు. ఈ క్రమంలో నాగార్జున సాగర్ నుంచి తాగునీటి అవసరాల కోసం తాత్కాలిక ఉపశమనంగా నీటిని విడుదల చేయగా, రెండు రోజుల్లో పాలేరు జలాశయంకు వచ్చి చేరాయి. దీంతో ప్రస్తుతం పాలేరు జలాశయం జలకళలాడుతోంది..



### రైతుల ముఖాల్లో వెల్లువిరుస్తున్న ఆనందం

పాలేరు జలాశయం నిండటంతో ఆయకట్టు రైతులు ముఖాల్లో ఆనందం వెల్లువెరిస్తోంది.. గత పది రోజుల క్రితం పాలేరు జలాశయం అడుగండటం, నాగార్జున సాగర్ లో నీళ్లు లేకపోవడంతో ఇక వర్షాలు కురవవు, చెరువు నిండదు..పంటలు పండవు అని అనుకున్న రైతుల కండ్లలో సంతోషం కనిపిస్తోంది.. పాలేరు జలాశయం నిండుకుండను తలపించడంతో పాలేరు జలాశయం అయకట్టుతో పాటు ఎన్ఎస్పీ మొదటి జోన్, రెండవ జోన్, మూడవ జోన్ ఆయకట్టు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైయ్యారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగులో మునిగిపోయారు. వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. జలాశయం పరిధిలోని 18వేల ఎకరాలు, సాగర్ పరిధిలోని 2.50 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసే పనిలో పడ్డారు. ముఖ్యంగా పాలేరు జలాశయం, పాత కాలువ కిందా రైతులు ఇప్పటికే వరినాట్లు ప్రారంభించగా, 30శాతం మంది రైతులు వరినాట్లను పూర్తి చేశారు. మిగిలిన రైతులు కూడా వరి పంటలను సాగు చేసే పనిలో పడ్డారు. మొత్తానికి వర్షాలు రావడం, జలాశయం నిండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### జలాశయంను పరిశీలించిన అధికారులు

పాలేరు జలాశయం నిండిపోయి అలుగు పడే పరిస్థితికి రావడంతో ఇరిగేషన్ అధికారులు, పోలీసులు శనివారం పాలేరు జలాశయంను పరిశీలించారు. ఎన్ఎస్పీఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు రత్నకుమారి, ఏఈ రామక్రిష్ణ, బీ.కోటేశ్వరరావు లతో పాటు కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ పరిశీలించారు. పాలేరు జలాశయంకు ఎగువ నుంచి వస్తున్న వరదనీటిని అంచనా వేస్తున్నారు. ఎక్కువ వరద వస్తే దిగువకు ఎంత నీరు విడుదల అవుతుందని అంచనా వేశారు. లోతట్టు ప్రజలకు అప్రమత్తం చేయాల్సి ఉంటుందా..? రోడ్లు మునిగిపోయి రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశం ఉంటుందా..? అనే విషయాలపై చర్చించారు. ఇక ఎగువ నుంచి నీరు వస్తుండటంతో పంటల సాగు కోసం నీటిని విడుదల చేయాలనే విషయంపై చర్చించారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చే పనిలో ఖమ్మం జిల్లా ఇరిగేషన్ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.

### తాగునీటి అవసరాల కోసం విడుదల చేసే అవకాశం

పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అలుగు పారే అవకాశం ఉంది. ఈ క్రమంలో పాలేరు జలాశయం నుంచి వరద వృధాగా పోకుండా కాపాడుకునే పనిలో ఇరిగేషన్ అధికారులు నిమగ్నమైయ్యారు. కూసుమంచి డివిజన్ ఈఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలేరు జలాశయం నీటిని కాపాడుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదకను అందించేందుకు గ్రౌండ్ లేవల్ సర్వే చేశారు. కాలువలు సిద్దం చేసుకునేందుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేశారు. అయితే ఎగువ నుంచి పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వస్తుండటంతో తాగునీటి అవసరాల నిమిత్తం చెరువులను నింపేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్దమైనట్లు తెలుస్తోంది. భక్తరామదాసు, పాలేరు పాతకాలువ, రెండవ జోన్ కు ఎడమ కాలువ ద్వారా నీటిని దిగువకు విడుదల చేయాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. మేరకు శనివారం ఇరిగేషన్ సీఈ స్థానిక మానేటరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కాలువలను సరిచూసుకోవాలని, ఎక్కడ ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ క్షణానైనా నీటిని కాలువల ద్వారా విడుదల చేస్తామని, అందుకే ఇరిగేషన్ అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు సమాచారం.

# ధనసరి సూర్యకు రావుల కృష్ణ ఘన సన్మానం




**మణుగూరు, జులై 22(విజయం న్యూస్):**

ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క కుమారుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దనసరి సూర్య సేవలను గుర్తిస్తూ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర సెక్రెటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ యువజన నేత రావుల కృష్ణ మణుగూరులో కృష్ణ రావుల యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల కృష్ణ మాట్లాడుతూ..దినదినాభివృద్ధి చెందుతూ..యూత్ జోడో యాత్ర, రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలలో యువత ఎక్కువ పాల్గొనే విధంగా కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ ఫలాలు వివరిస్తూ..పార్టీని బలోపేతం చేయడంలో చేసిన విశేష కృషిని గుర్తించిన ప్రెసిడెంట్ బీవీ శ్రీనివాస్, ఇంఛార్జి కృష్ణ అల్లవారులకు ధన్యవాదాలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ..నియోజకవర్గ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న దనసరి సూర్య వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని హస్తం గుర్తు పైన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు సూర్యను వరించాలని ఆకాంక్షిస్తూ..స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరేం ప్రశాంత్ (సామాజిక సేవా కార్యకర్త) జీఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు, కోరం రమేష్, పినపాక యువజన నాయకులు సతీష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు ఆరీఫ్ తదితరులున్నారు.



# అధికారులు ఎన్నికల ప్రక్రీయపై అవగాహణ కల్గి ఉండాలి

### కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, జూలై 22విజయం న్యూస్):**

అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గివుండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల యంత్రాల నిర్వహణపై జిల్లా అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ పూర్తయిన తర్వాత చేపట్టాల్సిన పనులపై అధికారులకు అవగాహన చేయించి, ఓటింగ్ యంత్రాల నిర్వహణపై ఓటింగ్ యంత్రాలతో అనుకరణ వాతావరణంలో శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధులను ఎలాంటి తప్పిదాలు లేకుండా సమర్థవంతంగా చేపట్టుటకు శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో
# ఓటర్ పాత్ర కీలకమైంది..!

- **అర్హులైన ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొనాలి**
- **ఓటర్లకు ఓటింగ్ కల్పించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూలై 22(విజయం న్యూస్):**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర ఎంతో కీలకమైనందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఓటరుకు ఓటింగ్ పై అవగాహనకు ఏర్పాటుచేసిన అవగాహన, సంచార ప్రదర్శన రథాలను, కలెక్టర్ స్థానిక పాత బస్టాండ్ వద్ద జెండా వూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో శాసనసభా నియోజకవర్గాల వారీగా ఒక్కో శాసనసభ నియోజకవర్గానికి రెండు చొప్పున సంచార రథాల (మొబైల్ వాహనాల) ద్వారా గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయించనున్నట్లు



ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు విశేష ప్రాధాన్యం వుందని, ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఓటు హక్కు నమోదు అయింది, లేనిది గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు, పంచాయితి కార్యదర్శులు, గ్రామ రెవెన్యు సహాయకుల నుండి, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ బిల్ కలెక్టర్ల ద్వారా తెలుసుకోవాలని, ఓటు హక్కు లేని వారు వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారంతా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈవీఎంల పనితీరుపై అవగాహన కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఐడివోసి, మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయాల్లో, నియోజకవర్గ కేంద్రాల తహసిల్ కార్యాలయాల్లో ఇట్టి అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవీఎం, వివి.ప్యాట్ ల పనితీరుపై అవగాహన, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఎస్డిసి దశరథం, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్లు శైలజ, సుమ, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రతిఒక్కరికి లైసెన్స్ ఉండాలి

- **ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు ఇవ్వడం మా కర్తవ్యం**
- **సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది**
- **కేవలం 15రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్**
- **ఎల్ఎల్ఆర్‌లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత నేను తీసుకున్నానని, 10వేల మంది లైసెన్స్ లేకుండా ఉన్నారన్న అంచనా మేరకు వారందరికీ లైసెన్స్ ఇవ్వడానికి పువ్వాడ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సులో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రలను శనివారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు. గడచిన మూడు రోజులుగా ధరఖాస్తు చేసుకున్న వారికి నేడు 602 మంది ఎల్ఎల్ఆర్ కు దరఖాస్తు చేసుకోగా, నేటి వరకు మొత్తం దాదాపు 2వేల మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉన్నారని ఒక సర్వే ప్రకారం తెలుసుకున్నానని వారందరికీ లైసెన్స్ ఇప్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నామని వివరించారు. మా ఫౌండేషన్ ద్వారా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అయ్యే ఖర్చును భరిస్తున్నామని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనేదే నా సంకల్పం అన్నారు. చాలా జిల్లాల్లో ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చి ప్రారంభించారని, చాలా మంది లైసెన్స్ కోసం అప్లై చేసుకోవాల్సిన అవసరం ఉందని వారందరికీ లైసెన్స్ ఇవ్వడం రవాణా శాఖ మంత్రిగా నా బాధ్యత అన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా కలిగి ఉండాల్సింది డ్రైవింగ్ లైసెన్స్ అని అన్నారు. ఇటీవలే కాలంలో ముఖ్యంగా యువత ఎక్కువ శాతం వాహనాలు నడుపుతున్నారని, అలాంటి వారు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిగా ఉందని, ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే దాదాపు 2వేల మందికి లైసెన్స్ ఇవ్వాగలగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీవో కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవీఐ వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆర్జేసీ కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోబారాణి, సైదా రావు తదితరులున్నారు.



## కార్మిక సమస్యల సాధనకై చలో కార్మిక గర్జన సభను జయప్రదం చేయండి

**ఏన్కూరు జూలై 22 (విజయం న్యూస్)**

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆగష్టు 4 హైదరాబాదులో జరిగే కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం ఏన్కూరులో కార్మిక వర్గాన్ని కలిసి చలో హైదరాబాద్ కార్మిక గర్జన కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నిలువు దోపిడికి గురి చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లాల్ మియా, మండలం కార్మిక వర్గం శ్రీను చారి వెంకటేశ్వర్లు, నారాయణ, రాజశేఖర్, ఉపేందర్ రావ్, కాశి రామారావు, రాంబాబు, బాబు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటిని కలిసిన ఏన్కూరు నాయకులు

**ఏన్కూరు జూలై 22 (విజయం న్యూస్)**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఏన్కూరు మండలానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్‌గా పొంగులేటిని నియమించినందుకు వర్షం వ్యక్తం చేస్తూ పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. నాచారం వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజు,నాయకులు గిద్ద గిరి సత్యనారాయణ, ఇండ్ల కృష్ణయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దళపతి భువనేశ్వర్ రాజు త్వరలో చేపట్టబోయే పాదయాత్ర గురించి చర్చించారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఆపాలి

**ఏన్కూరు జూలై 22 (విజయం న్యూస్)**

మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఆపాలని ఏన్కూరు మండల పాస్టర్ సంఘం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక ఫెలోషిప్ పాస్టర్ ఫ్రాన్సిస్ చర్చి ఆవరణలో పాస్టర్ సంఘ అధ్యక్షులు అద్భుత్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండించాలని, చర్చిలను తగలబెట్టడం, స్త్రీలను క్రూరంగా హింసించటం, కొట్టడం వాటిని ప్రధానమంత్రి జోక్యం చేసుకొని శాంతింప చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో పాస్టర్లు కే యేసు రత్నం, బి రాము, జాన్ పాల్, సురేష్, పీటర్ , ఫ్రాన్సిస్, ప్రకాష్, పాల్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగ దీక్షలతో తెలంగాణ రాలే..!

- అమరవీరుల త్యాగాలతో తెలంగాణ వచ్చింది..!
- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర దొర కేసీఆర్‌ను, సత్తుపల్లి దొర సండ్రను సాగనంపుతాం
- రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటం ఏకైక లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి





(సత్తుపల్లి-విజయం న్యూస్): కేసీఆర్ నీ దొంగ దీక్షల వలన తెలంగాణ రాష్ట్రం రాలేదని... అమరవీరుల త్యాగాల వలన తెలంగాణ సిద్ధించిందని.. రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీని మరిచి కాంగ్రెస్ పార్టీ పై విమర్శ చేయటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబు, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కోటూరు మానవతా రాయ్, కాంగ్రెస్ నాయకులు కొందూరు సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్న సభలో పొంగులేటి మాట్లాడుతూ..జిల్లాలో కొందరు డబ్బు , అధికార మదంతో మాట్లాడుతున్నారని, తెలంగాణలో రాష్ట్రంలో కేసీఆర్ దొరల వ్యవహరిస్తుంటే సత్తుపల్లిలో సండ్ర దొరల వ్యవహరిస్తున్నారన్నారు. ఇద్దరు దొరలను రాబోయే 60 రోజుల్లో ఇంటికి పంపుతామని వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తెచ్చే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, నాలుగు వేల రూపాయలు పింఛన్, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్తుతో కూడిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలపరుస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు అందరూ కలిసి మెలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముగ్గురు వార్డు కౌన్సిలర్లతోపాటు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తుపల్లి నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కి విశేష స్పందన లభించింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమితులై సత్తుపల్లి కి తొలిసారిగా పొంగులేటి విచ్చేసిన సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా నూతనంగా సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన క్యాంప్ కార్యాలయన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,18 వార్డ్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మండపాటి పద్మా జ్యోతి, రవీందర్ రెడ్డి, మండపాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, కాపా సుధాకర్, అడపా చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజ్, అప్పారావు, శివ వేణు, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి రాయల లక్ష సహాయం

(నేలకొండపల్లి-విజయం న్యూస్) పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి ఆలయానికి టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు లక్ష రూపాయలు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాసాని సత్యనారాయణ, కాసాని లింగయ్య, బోయినపల్లి శ్రీను, జెర్రిపోతుల అంజని,మేకపోతుల సురేష్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవిశెట్టి లక్ష్మీనారాయణకి నివాళులు అర్పించిన రాయల

ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి లక్ష్మీనారాయణ భౌతిక దేహానికి టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి, నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ముత్యం చిన్నకృష్ణ రావు,ముత్తగూడెం గ్రామ సర్పంచ్ భుజెందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, నాగయ్య, రామారావు, తోట సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# సీఎంకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎమ్మెల్యే, ఎంపీలు

### సీఎం కేసీఆర్‌ను కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు

**ఖమ్మం, జూలై 22(విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. వికలాంగులకు రూ.1000 పెంచడంతో ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. అలాగే పలువురు ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గ సమస్యలను సీఎంకు వివరించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీఎం కేసీఆర్ కలిసిన వారిలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తదితరులు ఉన్నారు.



# సీఎంని కలిసిన కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కందాళ..

(కూసుమంచి-విజయం న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మర్యాధపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులందరు శనివారం రాష్ట్ర ప్రగతిభవన్‌లో కలవగా, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూడా కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. అలాగే దివ్యాంగులకు రూ.1000 అధనంగా పెంచుతూ మంజూరు చేసి జీవోను విడుదల చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ, సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి ఎస్డీఎఫ్ నుంచి రూ.125 కోట్లు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌ని కోరిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, పల్లేగూడెం నుండి మంగళగూడెం వరకు రోడ్డు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. పిండిప్రోల్ జూనియర్ కళాశాలలో అదనపు గదులు కేటాయించాలని, ఒకేషనల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం కేసీఆర్‌తో చర్చించారు.